APTEL/25/A2843

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం
తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 32 ప్రకాశం, ఆదివారం 26-10-2025 పేజీలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో
- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు
కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు
98497 07349



క్రైమ్ కౌంటర్ న్యూస్... ప్రకాశం జిల్లా....గిద్దలూరు నంద్యాల పోవు ఘాట్ రోడ్డు నందు దిగువమెట్ట దాటిన తర్వాత పాత రైల్వే బ్రిడ్జి వద్ద నంద్యాల నుండి %ూ్రా 39 ఖ% 4445 నెంబర్ గల లారీ మొక్కజొన్నలోడుతో రాజమండ్రి కి వెళుతూ పాతా రైల్వే బ్రిడ్జి వద్ద లారీ అదుపు చేసుకోలేక బ్రిడ్జికి ఢీకొని లారీ డ్రైవర్ దూదేకుల బాల హుస్సేన్ 50 సంవత్సరములు కానాల గ్రామానికి చెందిన అక్కడికక్కడే మృతి..

లారీ క్లీనర్ పట్నం చిన్నయ్యకు స్వల్ప గాయాలు..

2 కిలోమీటర్ మేరా ట్రాఫిక్కు జామ్...

మోటార్ బైకులు మరియు చిన్న వాహనాలు తప్ప పెద్ద వాహనాలకు రాకపోకలు బంద్..

గిద్దలూరు పట్టణ సిఐ వారి సిబ్బంది అక్కడే ఉండి ట్రాఫిక్ క్లియర్ చేస్తున్నారు.. క్లియర్ కావడానికి సుమారు సాయంత్రం అవుతుందని అంచనా...

## భారీ వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి-

### జిల్లాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

క్రైమ్ కౌంటర్ న్యూస్ ....ప్రకాశం జిల్లా.... జిల్లాలో తుఫాను ప్రభావంతో ఎడతెరిపిలేని వర్షాల వలన నీట మునిగిన పంటల రైతులను ఆదుకోవాలని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా డిమాండ్ చేశారు. జిల్లాలో పశ్చిమ ప్రకాశంతో పాటు మొత్తంగా జిల్లాలోని 19 మండలాలలో అధిక నష్టం జరిగిందని అన్నారు. ముఖ్యంగా పత్తి, సజ్జ, జొన్న, వేరుశనగ, వరి, పొగాకు, కూరగాయల పంటలు, మొక్కజొన్న, మిరప తదితర పంటలు నీట మునగడంతో రైతులు భారీగా నష్టపోయారని ఆవేదన వ్యక్తపరిచారు. లక్షలాది రూపాయలు అప్పులు చేసి వేసిన పంటలు చేతికొచ్చే దశలోఈ విధంగా నీట మునగడంతో రైతులు లబోది ఇవ్వమంటున్నారని, జిల్లా వ్యవసాయ అధికారులు పంట నష్టం అంచనా వేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంట నష్టం పరిహారం అందజేయాలని కోరారు. జిల్లాలో దాదాపు 12, వేల హెక్టార్లలో పంట నష్టం సంభవించింది అని వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన పంటలను అంచనా వేసి ప్రభుత్వానికి వెంటనే నివేదిక



అందించాలని తద్వారా వివిధ పంటల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని షేక్ సైదా కోరారు.....

## తుఫాను ప్రభావంతో ఆకలితో అలమటిస్తున్న ఆదరణ కోల్పోయిన హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు అండగా నిలిచి నిత్యవసర సరుకులు పంపిణీ







క్రైమ్ కౌంటర్ న్యూస్ ...ప్రకాశం జిల్లా.... తుఫాను ప్రభావంతో ఆకలితో అలమటిస్తున్న ఆదరణ కోల్పోయిన హెచ్ఐవి ఎయిడ్స్ బాధితులకు అండగా నిలిచి నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ కుమార్తెలు బి. అక్సా, బి హవీల గత వారం రోజులుగా భారీ వర్షాల కారణంగా రోజువారి నిరుపేద కుటుంబాలపై వారి జీవనపై తీవ్ర ప్రభావం చూపించినది అందులో మరి ప్రాముఖ్యంగా హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి బాధితులపై తీవ్ర ప్రభావం చూపించినది వారికి సరైన ఆహార నిలువలు లేక, వారికి సరైన ఆదరణ లేక ఆకలితో పస్తులు ఉంటున్నారని అని వారి దయనీయ పరిస్థితిని అర్థం చేసుకున్న మేదరమెట్ల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.వి.సాగర్ వారి యొక్క మనోవేదన అర్థం చేసుకున్న బివి సాగర్ ఈ విషయాన్ని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు బి వి సాగర్ ఇద్దరు కుమార్తెలైన బి అక్సా, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్, బి.హవీలా స్టాఫ్ నర్స్ దృష్టికి తీసుకుని వెళ్ళగా స్పందించి వారి ఇద్దరి కుమార్తెల సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం( దిశ ) హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టీఐ ఆధ్వర్యంలో శనివారం ఇంటెన్సిఫైడ్ ఐఇసి అవగాహన కార్యక్రమంలో భాగంగా అద్దంకి, కోరిసపాడు మండలంలో ఉన్నటువంటి హెచ్ఐవి ఎయిడ్స్ బాధిత మహిళలకు మేదరమెట్ల హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టి ఐ కార్యాలయంలో కొన్ని రోజులు సరిపోయే విధంగా నిత్యవసర సరుకులను మేదరమెట్ల ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి చిట్టిబాబు, %పీ్నజుూ% బ్రహ్మానందం, ఎం రాందాస్ మేదరమెట్ల ప్రైమరీ హెల్త్ సెంటర్ యు డి.సి గారి చేతుల మీదుగా బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో హెల్ప్ టి ఐ ప్రోగ్రామ్ మేనేజర్ మేదరమెట్ల టి దుర్గా సురేంద్ర, ఔట్రిచ్ వర్కర్లు ఆర్ కృష్ణవేణి ఎం. మల్లేశ్వరి టీ దుర్గ భవాని, ఏఎన్ఎం రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.....

## ప్రాజెక్ట్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి?

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు



క్రైమ్ కౌంటర్ ప్రతినిధి లింగసముద్రం , గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాళ్లపాడు ప్రాజెక్టు నిండుకుండలా ఉందని ప్రాజెక్ట్ అధికారులు ఎప్పటికప్పుడు ప్రాజెక్టును పరిశీలిస్తూ నీటిమట్టాన్ని చూస్తూ ఉండాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు అన్నారు. శనివారం ఆయన రాళ్లపాడు ప్రాజెక్టును పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం నుంచి పడుతున్న వర్షాలకు ప్రాజెక్ట్ పూర్తిగా నిండు వచ్చిందని రైతులకు ఈ సంవత్సరం సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు నీటిని విడుదల చేయాలని అదేవిధంగా మరల తుఫాను ఉందని అధికారులు చెబుతున్నారు కాబట్టి ప్రాజెక్టు అధికారులు అప్రమత్తంగా ఉండే ప్రాజెక్టు ఎటువంటి నష్ట రాకుండా చూడాలని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టుకు సంబంధించిన సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించి ప్రాజెక్టుకి ఎటువంటి నష్టం కలగకుండా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు ఆనంద్ మోహన్, నాయకులు డి బాబురావు, కే హరిబాబు, డి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల కొరకు శబరిమలకు అద్దె ప్రాతిపదికన ప్రత్యేక బస్సులు కలవు



కార్తీక పౌర్ణమి సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ కందుకూరు డిపో వారి పంచారామ క్షేత్రాలు దర్శనం కొరకు ప్రతి ఆదివారం అనగా 02/11/25, 09/11/25, 16/11/25 తేదీలలో కందుకూరు డిపో నుండి సూపర్ లగ్జరీ బస్సు రాత్రి 08:00 గంటలకు బయలుదేరి సోమవారం రోజున పంచారామ క్షేత్రాలు దర్శించుకుని మంగళవారం ఉదయం కందుకూరు చేరను. టిక్కెట్లు ధర: 2100/- మాత్రమే. మరియుఅరుణాచల యాత్ర తేదీ 3 /11 /2025 సాయంత్రం 8 గంటలకు కందుకూరు నుండి సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరును. ఈ యాత్ర నందు కంచి అరుణాచలం గిరి ప్రదర్శన గోల్డెన్ టెంపుల్ కాణిపాకం మొదలగు పుణ్యక్షేత్రములు దర్శించుకుని వచ్చును టిక్కెట్ ఒకరికి 2200/- యాత్రకు ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం కలదు ఆన్లైన్లో రిజర్వేషన్ చేసుకున్న సౌకర్యం కలదు

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్. 9652260174


## అడవివరంలో సెంట్రల్ జైలు కోసం అప్పట్లో 100 ఎకరాలు తీసుకున్న ప్రభుత్వం

రాష్ట్ర ప్రభుత్వం అవసరమైనప్పుడల్లా సింహాచలం దేవస్థానానికి చెందిన భూములను తీసుకుంటోంది. వాటికి ప్రత్యామ్నాయ భూముల కేటాయింపులో మాత్రం తీవ్ర తాత్సారం చేస్తోంది. అనేక ఏళ్లు గడిచాక ఎక్కడో ఒకచోట ఇచ్చి చేతులు దులుపుకొంటోంది. పదిహేనేళ్ల క్రితం సెంట్రల్ జైలు నిర్మాణం కోసం అడవివరంలో భూములు తీసుకొని, ప్రత్యామ్నాయంగా మధురవాడలో భూములు ఇచ్చింది. ఇప్పుడు మళ్లీ వాటిని వెనక్కి తీసుకుంది.

ఇటీవల ఐటీ కంపెనీలకు భూములు భారీగా అవసరం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం సింహాచలం దేవస్థానం భూములపై దృష్టిపెట్టింది. అడవివరం సర్వే నంబరు 275లో 150 ఎకరాలను తీసుకుంది. అక్కడ ప్రస్తుతం మార్కెట్ విలువ చదరపు గజం రూ.17 వేలు లెక్కన చూపించి, ఆ భూముల విలువ రూ.1,234.20 కోట్లుగా పేర్కొంది. గతంలో అంటే 2006 కొత్త సెంట్రల్ జైలు నిర్మాణం కోసం అదే అడవివరంలో 100 ఎకరాలు తీసుకుంది. దానికి ప్రత్యామ్నాయంగా మధురవాడలోని సర్వే నంబర్లు 420, 424లలో 106.47 ఎకరాలు ఇచ్చింది. వాటిని కూడా ఇప్పుడు ఐటీ కంపెనీలకు అవసరమని గత నెలలో వెనక్కి తీసుకుంది. అక్కడ చదరపు గజం రేటు రూ.44 వేలుగా ఉందని, వాటి విలువ రూ.2,267.38 కోట్లుగా చూపించింది. అడవివరంలో 150 ఎకరాలు, మధురవాడలో 106.47 ఎకరాలు మొత్తం 256.47 ఎకరాలు కాగా వాటి విలువ రూ.3,501.58 కోట్లుగా వెల్లడించింది.

### ప్రత్యామ్నాయంగా మళ్లీ ఆ కొండల్లోనే


పంచగ్రామాల భూ సమస్య పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి తీవ్రంగా కృషిచేస్తున్న సంగతి తెలిసిందే. 2008 సర్వే లెక్కల ప్రకారం 12,149 మంది ఆక్రమించిన దేవస్థానం భూమి విస్తీర్ణం 420 ఎకరాలు. దానికి ప్రత్యామ్నాయంగా 547 ఎకరాలు ఇవ్వడానికి ప్రతిపాదిస్తే దానిని దేవస్థానం ఛైర్మన్ అశోక్‌గజపతిరాజు తొలుత వ్యతిరేకించారు. ఆ తరువాత గాజువాక, మల్కాపురం, గొల్లలపాలెం, పెదగంట్యాడల్లో మొత్తం 610.89 ఎకరాల కొండలను ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. వాటి విలువ రూ.5,231 కోట్లుగా న్యాయస్థానానికి తెలిపింది. అక్కడ ఆమోదం



లభిస్తే వాటిని బదలాయిస్తారు.

ఇప్పుడు తాజాగా ఐటీ కంపెనీల కోసం తీసుకున్న 256.47 ఎకరాలకు ప్రత్యామ్నాయంగా మళ్లీ అదే కొండల్లో అదే ప్రాంతాల్లో అంటే గాజువాక, ములగాడ మండలాల్లోని మల్కాపురం, గొల్లలపాలెం, ములగాడల్లోని అవే సర్వే నంబర్లలో 370.9 ఎకరాలు ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ప్రతిపాదించారు. గాజువాకలో గజం రూ.32 వేలు, గొల్లలపాలెంలో రూ.22 వేలు, మల్కాపురంలో రూ.17 వేలు చొప్పున మార్కెట్ ధర నిర్ణయించారు. ఈ లెక్కన ప్రత్యామ్నాయంగా ఇచ్చే భూమి విలువ రూ.4,089.19 కోట్లు అని పేర్కొన్నారు. అంటే పాతవి, కొత్తవి కలిపి రూ.9,320 కోట్ల విలువైన భూములు దేవస్థానానికి ఇవ్వడానికి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. అయితే అవన్నీ కొండలని, పైగా పారిశ్రామిక ప్రాంతానికి దగ్గరగా ఉన్నాయని, నివాసాలకు ఉపయోగపడవని దేవస్థానం అధికారులు పెదవి విరుస్తున్నారు. కొన్నాళ్ల తరువాత ఆ భూములను కూడా వెనక్కి తీసుకున్నా ఆశ్చర్యపోవలసిన అవసరం లేదని వ్యాఖ్యానిస్తున్నారు.

# ప్రజల భద్రతే లక్ష్యం- ట్రావెల్ బస్సుల తనిఖీలు -సి ఐ ఎం భీమా నాయక్





**పామూరు, అక్టోబర్ 25, క్రైం కౌంటర్** ప్రయాణికుల భద్రత దృష్ట్యా పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ శనివారం ప్రైవేట్ ట్రావెల్ బస్సులు పై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు

ఈ సందర్భంగా సిఐ ఎం భీమానాయక్ మాట్లాడుతూ నిబంధనలు పాటించని ప్రైవేట్ ట్రావెల్ పై చట్టపరమైన చర్యలు తప్పు అని హెచ్చరించారు .ప్రమాద సమయాల్లో ప్రయాణీకులు సురక్షితంగా బయటపడటానికి అవసరమైన భద్రతా ఏర్పాట్లు బస్సులలో ఉన్నాయా లేదా అనే అంశంపై పోలీసులు ప్రధానంగా దృష్టి సారించారు. అత్యవసర సమయాల్లో సులభంగా తెరవడానికి వీలుండే అత్యవసర తలుపుల పనితీరును, అలాగే కిటికీల అద్దాలను బద్దలు కొట్టడానికి ఉపయోగించే గాజు బ్రేకర్లు ప్రతి బస్సులో అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. లగేజ్ కంపార్ట్‌మెంట్లలో మండే పదార్థాలు లేదా చట్టవిరుద్ధ వస్తువులు ఏవైనా రవాణా అవుతున్నాయని జాగ్రత్తగా పరిశీలించారు. బస్సు యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్, డ్రైవర్ లైసెన్స్ మరియు ఇతర అనుమతులను కూడా పరిశీలించడం జరిగింది.

అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని, గడువుముగిసిన అగ్నిమాపక పరికరాలను వినియోగించరాదని మరియు వాటిని ఉపయోగించే విధానము పూర్తీ స్థాయిలో తెలుసుకోవాలని డ్రైవర్స్ కు సూచించారు.

తనిఖీల్లోడ్రైవర్లకు రవాణా శాఖ నిబంధనల ప్రకారం ఉంచుకోవాలన్నారు. అలాగే, వెంటనే ఆ లోపాలను సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో బస్సులను రోడ్లపై తిరగడానికి అనుమతించబోమని సిఐ భీమానాయక్ హెచ్చరించారు ఐ వాంట్ పామూరు ఎస్సై టి కిషోర్ బాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఈ తనిఖీల్లో బస్సుల్లో ఉన్న ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు, గ్లాస్ బ్రేకర్లు, ఎమర్జెన్సీ డోర్లు, లగేజ్ కంపార్ట్‌మెంట్ భద్రత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రమాదాలను ముందుగానే నివారించేందుకు ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతున్నాయని వారు తెలిపారు.

# నాగుల చవితి పండుగ వేడుకలు



**క్రైమ్ కౌంటర్ ప్రతినిధి టి.నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,** డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో నాగుల చవితి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజలు శనివారం జరిగాయి. పట్టణంలోని కోవూరు రోడ్ పుట్ట వద్ద మహిళలు పూజ కార్యక్రమంలను చేపట్టారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులకు అన్న సంతర్పణ జరిగింది. కనిగిరి రోడ్డు అయ్యప్ప స్వామి వద్ద సందర్భంగా మహిళలు పుట్టల లో పాలునుపోశారు. భక్తులు విశేషంగా తరలి వచ్చారు.

# తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. కలెక్టర్ రాజాబాబు



**ఒంగోలు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**తుఫాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉందని కలెక్టర్.పి.రాజాబాబు చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి . బి.చిన ఓబులేసుతో కలిసి శనివారం ప్రకాశం భవనంలో ఆయన ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా తీసుకున్న చర్యలతో పాటు, వచ్చేవారం జిల్లా పైన మంతా తఫాను ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తున్న తీరును ఆయన వివరించారు.గత నాలుగు రోజులుగా జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలను యంత్రాంగం సమర్థంగా ఎదుర్కొన్నట్లు చెప్పారు. భారీవర్ష ప్రభావిత ఆరు ఆవాస ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. మరోవైపు, మంతా తుఫాను ప్రభావం ఈనెల 27, 28, 29 తేదీలలో ప్రకాశం జిల్లాపైనా ఉంటుందనే హెచ్చరికల దృష్ట్యా మూడంచెల ప్రణాళికతో జిల్లా యంత్రాంగం వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. తుఫానుకు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని, ప్రభావిత ప్రాంతాలను గుర్తిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా తుఫాను సమయంలో ప్రజలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలియజేస్తూ సహాయక చర్యలు చేపట్టే జిల్లా యంత్రాంగానికి సహకరించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

తుఫాను సమయంలో ప్రజలెవరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దని కలెక్టర్ కోరారు. తుఫాను తర్వాత పరిస్థితిని సత్వరమే పూర్వస్థితికి తీసుకువచ్చేలా అవసరమైన చర్యలను ముమ్మరంగా చేపట్టేలా కావాల్సిన సామగ్రిని, మానవ వనరులను పూర్తిస్థాయిలో సమకూర్చుకునేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ఎలాంటి పరిస్థితి ఎదురైనా సమర్థంగా ఎదుర్కొనేలా క్షేత్రస్థాయి సిబ్బంది మొదలు, జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం సన్నద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు.

కమాండ్ కంట్రోల్ సెంటర్లు

ప్రజలకు ఎలాంటి సమస్య తలెత్తినా తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చేలా జిల్లాస్థాయిలో కలెక్టర్ కార్యాలయంతో పాటు డివిజన్ కేంద్రాలలోనూ, మండల స్థాయిలోనూ ప్రత్యేక కమాండ్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లో 1077 టోల్ ఫ్రీ నంబరుతో కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్తు శాఖ తరపున 9440817491 నంబరుతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా డివిజన్లో స్థాయిలో కనిగిరి ( 7893208093), మార్కాపురం ( 9985733999), ఒంగోలు ( 9281034437)లో కూడా కమాండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. వీటిలో ఏ కేంద్రానికి ఫోన్ చేసినా మొత్తం సమాచారం క్షేత్రస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులకు చేరేలా ఏర్పాటు చేశామన్నారు. ఆ సమస్యను సత్వరమే పరిష్కరించేలా వివిధ శాఖల సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు.

బాధితులకు పరిహారం ప్రస్తుతహొహొభారీ వర్షాల దృష్ట్యా సముద్రంలో వేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తం చేశామని, దీని ద్వారా తమ జీవనోపాధి కోల్పోతున్నట్లు వారు చెప్పారని కలెక్టర్ వివరించారు. ఇలాంటి ఐదు వేల కుటుంబాలను గుర్తించామన్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు ఇబ్బంది పడినట్లు ఆయన తెలిపారు. వీరికి అవసరమైన ఆర్థిక సహాయం చేస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు చెప్పారు.

రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో రెవెన్యూ సమస్యలపైన ' మీకోసం ' కార్యక్రమములో అధిక అర్జీలు వస్తున్నట్లు గుర్తించామని కలెక్టర్ చెప్పారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఆన్లైన్లో అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతోనే కనిగిరి తహసిల్దారును సస్పెండ్ చేశామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించినా కఠిన చర్యలను తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ట్రాఫిక్ సమస్యకు చెక్




నగరంలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడంతోపాటు భవిష్యత్తులో పెరిగే ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీస్, జీవీఎంసీ కమిషనర్‌లు, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. రద్దీ మార్గాల్లో ట్రాఫిక్ ఉల్లంఘనలకు అడ్డుకట్ట వేసేలా సీసీ కెమెరాల నిఘా పెంచడంతోపాటు నేరస్తులు, పాత నేరగాళ్లు రోడ్లపైకి రాగానే వెంటనే సమాచారం పోలీసులకు చేరేలా ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిజేషన్ కెమెరాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఐదేళ్లపాటు నిర్వహణకు ఆసక్తి కలిగిన సంస్థల నుంచి ఆర్‌ఎఫ్‌పీలను జీవీఎంసీ ద్వారా పిలవాలని శుక్రవారం జరిగిన సమావేశంలో ముగ్గురు అధికారులు నిర్ణయించారు.నగరంలో వాహనాల సంఖ్య పెరిగిపోతుండడంతో నిత్యం ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఇలాంటి సమయంలో కొందరు వాహన చోదకులు సిగ్నల్స్ దగ్గర వేచి ఉండలేక జంపింగ్‌లకు పాల్పడడం, ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడపడం చేస్తున్నారు. దానివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాహనచోదకులు ఎక్కువసేపు కూడళ్లలో ఆగకుండా ట్రాఫిక్ సిగ్నల్స్ సింక్రనైజేషన్, ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడే వారికి ఆటోమేటిక్‌గా ఈ–చలాన్ జారీ అయ్యేలా, నేరస్తులు రోడ్లపైకి వస్తే తక్షణం సమాచారం అందించేలా (ఫేషియల్ రికగ్నిజేషన్ కెమెరాలను ఏర్పాటుచేయడం ద్వారా) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత వ్యవస్థను ఏర్పాటుచేయాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి భావించారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌తో పలుమార్లు భేటీ అయి తన అంతరంగాన్ని వెల్లడించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు జీవీఎంసీ కమిషనర్ కూడా సుముఖత వ్యక్తంచేయడంతో పైలట్ ప్రాజెక్టుగా దేశంలోని వివిధ పేరున్న సంస్థల ద్వారా నగర పరిధిలోని ఐదుచోట్ల ఏఐ ఫేషియల్ రికగ్నిజేషన్ కెమెరాలను ఏర్పాటుచేసి నెల రోజులపాటు ట్రయల్ రన్ నిర్వహించారు. వాటి ఫలితాలపై నెల కిందట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులు సమీక్ష నిర్వహించారు. ఇలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను అందుబాటులోకి తేవాల్సిందేనని అధికారులు నిర్ణయించారు. ఆ తర్వాత సీసీ కెమెరాల ఏర్పాటు అంశం మరుగునపడిపోయింది. సీపీ శంఖబ్రతబాగ్చి శుక్రవారం కలెక్టర్ ఎంఎన్‌హరేంధిరప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌తో భేటీ అయి ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు అంశంపై చర్చించారు. ఐదేళ్లపాటు నిర్వహణకు ఆసక్తి ఉన్న సంస్థల నుంచి ప్రతిపాదనలు స్వీకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌కు కలెక్టర్ సూచించారు.

101 కూడళ్లలో ఏటీసీఎస్ కెమెరాలు, 25 చోట్ల ఏఐ కెమెరాలుట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను బలోపేతం చేయడంతోపాటు నేరాలకు అడ్డుకట్ట వేయడానికి నగరంలో 101 కూడళ్లలో అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ (ఏటీసీఎస్) కెమెరాలను ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. ఈ కెమెరాలు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడిన వాహనాలను గుర్తిస్తాయి. దాంతో వాహన యజమానులకు ఆటోమేటిక్‌గా ఈ–చలాన్‌ను జారీ అయిపోతాయి. హెల్మెట్ లేకుండా వాహనం నడిపినా, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడిపినా, ట్రిపుల్ రైడింగ్, స్పీడ్ డ్రైవింగ్, రాంగ్‌రూట్‌లో డ్రైవింగ్ చేసినా సీసీ కెమెరాలు గుర్తించి పోలీసుల ప్రమేయం లేకుండానే జరిమానా విధించేస్తాయి. అంతేకాకుండా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద రద్దీని బట్టి ఆటోమేటిక్‌గా సిగ్నల్స్ మారడం, ఒక కూడలి వద్ద గ్రీన్ లైట్ పడితే, అక్కడి నుంచి వాహనాలు తర్వాత కూడలికి వెళ్లేసరికి గ్రీన్‌సిగ్నల్ ఉండేలా సిగ్నల్ సింక్రనైజేషన్ చేస్తారు. దీనివల్ల ప్రస్తుతం ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు ఇతర విధులపై దృష్టిపెట్టేందుకు అవకాశం దొరుకుతుంది. నగరంలో రద్దీగా ఉండే ప్రాంతాల్లో 25చోట్ల అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఏఐ ఆధారిత ఫేషియల్ రికగ్నిజేషన్ కెమెరాలను ఏర్పాటుచేస్తారు. దీనివల్ల నగరంలో లేదంటే రాష్ట్రంలో ఎక్కడైనా నేరాలకు పాల్పడి తప్పించుకుని తిరుగుతున్నవారు, పాతకేసుల్లో నిందితులుగా ఉన్నవారు రోడ్డుపైకి వస్తే ఆయా కెమెరాలు వారి ముఖాన్ని గుర్తించి వారిపై ఉన్న కేసులు, వారెంట్‌లతో

2 లో

# ఆర్టీసీ పెట్రోలు తాగేశారు! ఐదేళ్లలో రూ.83 లక్షలు స్వాహా

నేడో, రేపో బాధ్యులపై చర్యలు

జిల్లా కేంద్రమైన ఏలూరు ఆర్టీసీ బంకులో సంస్థ సిబ్బంది అక్రమాలకు తెరతీశారు. . లక్షలాది రూపాయలు స్వాహా చేశారు. అసిస్టెంట్ డిపో క్లర్క్ ప్రధాన సూత్రధారుడిగా ఆరోపణలున్నాయి. ఆయనతో పాటు మరో 14 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఏకమయ్యారు. బిల్లులకు లెక్కచూపకుండా దాదాపు రూ.83 లక్షలు స్వాహా చేశారు. అధికారులు నెలరోజుల పాటు తనిఖీలు, విచారణ పూర్తి చేశారు. బా?ధ్యులపై చర్యలకు సమాయత్తం అవుతున్నారు.

ఏలూరు కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆర్టీసీ నిర్వహణలో ఉన్న పెట్రోలు బంకులో ఆర్థిక అవకతవకలు బయటపడ్డాయి. 2021లో వైసీపీ ప్రభుత్వం హయాంలో అప్పటి రవా ణాశాఖ మంత్రి పేర్నినాని ఈ బంకు ప్రారంభించారు. ఆర్డీసీ డిపో, కార్గో అసిస్టెంట్ మేనేజర్లు పర్యవేక్షణ లేకపోవడంతో ఏడీసీ స్థాయి క్లర్క్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది లక్షల్లో అవకతవకలకు పాల్పడ్డారు. ఇటీవల ఆడిటిం గ్ అధికారులు తనిఖీ చేయగా రూ.83 లక్షల మేర బిల్లులకు లెక్కలు, రశీదులు లేవు. రికార్డుల్లో తేడాతో అవకతవకలు జరిగినట్లు తేలింది. తర్వాత ఆర్టీసీ ఉన్నతాధికారులు, విజిలెన్స్, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్లు కూడా ఆరా తీయడంతో ఈ మొత్తాలను సొంతానికి వాడే సుకున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి.

డిజిటల్ పేమెంట్ నొక్కేశారు

2021%–%2025 మధ్య కాలంలో రోజూ బం కులో నగదు జమ, గూగుల్, ఫోన్‌పే మొత్తా లను బిల్లులతో కలిపి సంస్థ పేరిట జమ చేయాల్సి ఉంది. ప్రతీ రోజు సుమారు నగదు రూ.4లక్షలు, ఫోన్ పే, గూగుల్ పే ద్వారా రూ.40 వేలు వసూలైతే మరుసటి రోజు చేతివాటం ప్రదర్శించారు. ఫోన్‌పే లావాదేవీల పాత బిల్లులను ఆ మొత్తాలతో భర్తీ చేసి నిధులు స్వాహా చేశారు. ఇందులో ఏడీసీ పాత్ర కీలకంగా చెబుతున్నారు. అతని సొంత బ్యాంకు ఖాతాల్లో లావాదేవీలు




ఆరా తీస్తే వాస్తవాలు బయటపడతాయని చెబుతున్నా రు. ఆడిట్ లెక్కల్లో తేడాగా పరిగణించిన మొత్తాన్ని స్వాహా చేసినట్లు గుర్తించి బాధ్యులపై కేసులు లేకుండా చేయాలని చూస్తున్నారని చెబుతున్నారు.కొంత మొత్తం జమ?ఇదిలా ఉండగా బంకు లావాదేవీలు పర్య వేక్షించాల్సిన వారు ఉద్యోగాలు కోల్పోతామన్న భావనతో కొన్ని లక్షలు నగదు సంస్థకు జమ చేసినట్లు తెలిసింది వారిపై సంస్థాగత చర్య లు లేకుండా చూసుకునే విధంగా జాగ్రత్త పడినట్లు విమర్శలు వస్తున్నాయి. మరోవైపు సిబ్బందిని కాపాడడానికి ఎత్తుగడ అయి ఉండవచ్చని చెబుతున్నారు.అధికారుల మాటే మిటి?బంకు లావాదేవీలపై సంస్థ అధికారులు ఆడిట్ చేయలేదు. పర్యవేక్షణ చేయని డీఎం లు, ఇతర పర్యవేక్షణాధికారులను విచారించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు సూత్రధారులెవరో ఉన్నతాధికారుల చర్యలతోనే బయటపడుతుందని చెబుతున్నారు. ఈ విషయంపై డీపీటీవో షేక్ షబ్నం మాట్లాడుతూ అవకతవకలపై కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు.

# ముంచుకొస్తున్న మొంథా



ఏలూరు సిటీ, అక్టోబరు 25: బంగా ళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈనెల 27న తీవ్ర తుఫాన్‌గా మారనుంది. మొంథాగా పిలిచే తుఫాన్ ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ చెబుతోంది. మచిలీప ట్నం%-% కళింగపట్నం మధ్య కాకినాడ సమీపంలో తీరాన్ని దాటే అవకాశం ఉందని, తీరం దాటే సమయంలో గాలుల తీవ్రత గరిష్ఠంగా గంటకు 90 నుంచి 110 కిలోమీటర్లు వరకు ఉంటుందని చెబుతున్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.

ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు

జిల్లాలో మొంథా తుఫాను ప్రభావం తీవ్ర స్థాయి లో ఉంటుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేప థ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని కలెక్టర్ కె.వెట్రిసెల్వి విజ్ఞప్తిచేశారు. కలెక్టరేట్‌లో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించి ముం దస్తు చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఈనెల 28, 29 తేదీలలో తీవ్రమైన గాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గాలుల కు హోర్డింగ్స్, స్థంభాలు, చెట్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, పూరిళ్లు కూలిపోవచ్చని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎటువంటి ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతా ల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల న్నారు. నదులు, చెరువుల్లోకి ఎవరూ ఈతకు వెళ్లకుండా, మత్స్యకారులు చేపలవేటకు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. కొల్లేరు లంక ప్రాంతా ల్లోని ప్రజలను చేపల వేటకు వెళ్లరాదని సూచించాల న్నారు. సమాచార వ్యవస్థ స్తంభించకుండా టెలికాం టవర్ల వద్ద జనరేటర్లు సిద్ధం చేయాలన్నారు. వాటి ఏర్పాట్లను సంబంధిత మండల తహసీల్దార్లు తనిఖీ చేయాలన్నారు. తుఫాను ప్రమాదం తొలగే వరకు జిల్లాలో అధికారులు, సిబ్బంది ప్రధాన కార్యస్థానాల లో ఉండాలని, ప్రజలకు అవసరమైన సేవలందించా లన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో 24 గంటలు పనిచేసేలా కంట్రోల్‌రూమ్స్ ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలన్నారు. లోతట్టు ప్రాంతాల లో ప్రసవ సమయానికి దగ్గరగా ఉన్న గర్భిణులను దగ్గరలోని పీహెచ్‌సీలకు తరలించాలని, సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వరద ఉధృతి ఎక్కు వగా ఉన్న కల్వర్టులు, కాజ్‌వేలు, వాగులను ప్రజలు దాటకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించాలన్నారు. విద్యుత్ ప్రమాదాల కారణంగా ఏ ఒక్కరు ప్రాణాలు పోకుండా విద్యుత్ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అధికారులకు సెలవులు కట్

జిల్లాలో వరద తుఫాన్ ప్రమాదం ముగిసే వరకు అధికారులు, సిబ్బందికి సెలవులు మంజూరు చేయ డం జరగదని కలెక్టర్ స్పష్టం చేశారు. సెలవులో ఉ న్న వారి సెలవు రద్దు చేశామని, వారు వెంటనే విధులకు హాజరు కావాలన్నారు. సమీక్షలో జేసీ ఎంజె అభిషేక్ గౌడ, డీఆర్వో వి విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి విన్నూత్న, ఆర్డీవోలు అచ్యుత్ అంబరీష్, రమణ, సర్వే శాఖ ఏడీ అన్సారి, ఏలూరు నగరపాలకసంస్థ కమిషనర్ ఎ.భానుప్రతాప్, జిల్లా వైద్యాధికారి పిజె అమృతం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ అప్రమత్తరారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏలూరు, జంగారెడ్డిగూడెంలలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేసిందని ఎస్ఈ పి.సాల్మన్‌రాజు తెలిపారు. విద్యుత్ సమస్యలు దగ్గరలోని విద్యుత్ శాఖాధికారులకు గాని 1912 నెంబర్‌కు గాని తెలియజేయాలన్నారు.రైతుల ఆందోళనమొంథా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భారీ వర్షాలతో 9మండలాల్లోని 31 గ్రామాల్లో 1987 ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. ప్రస్తుతం జిల్లాలో వరి సాగు వివిధ దశల్లో ఉంది. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాల వరి చేలు నేలకొరిగితే నష్టం ఎక్కువగా ఉంటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. అరటి, కూరగాయల సాగుతో పాటు మామిడి, జీడితోటలలో కూడా నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

ఏలూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటుమొంథా తుపాను నేపథ్యంలో ఏలూరు జిల్లాలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. కంట్రోల్‌రూమ్ నంబర్లు 9491041419, టోల్‌ఫ్రీ నంబర్ 18002331077 గా కలెక్టర్ ప్రకటించారు.ప్రజా సమస్యలపై అర్జీలను స్వీకరించడానికి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ రద్దు చేసిన ట్లు కలెక్టర్ ప్రకటించారు. తుఫాన్ హెచ్చరిక నేపథ్యంలో మార్పును ప్రజలు గమనించాలన్నారు.

# ట్రాఫిక్ సమస్యకు చెక్

కూడిన సమాచారాన్ని పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు చేరవేస్తాయి. అక్కడి సిబ్బంది ఆయా సమాచారం ఆధారంగా సమీపంలోని పోలీసులను అప్రమత్తం చేసి వారిని అదుపులోకి తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. అలాగే ప్రముఖులు పర్యటించే మార్గాలైన జాతీయ రహదారి, రైల్వేస్టేషన్ రోడ్డు, ఎన్ఏడీ జంక్షన్ నుంచి పెందుర్తి వరకు బీఆర్‌టీఎస్ రోడ్లను గ్రీన్‌కారిడార్‌గా గుర్తించాలని నిర్ణయించారు.

ఐదేళ్ల నిర్వహణకు ఆర్ఎఫ్‌పీనగరంలో ఏర్పాటుచేసే ఏటీసీఎస్ కెమెరాలతోపాటు ఏఐ కెమెరాలను ఏర్పాటుచేయడమే కాకుండా వాటిని ఐదేళ్లపాటు నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న సంస్థల నుంచి రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్ఎఫ్‌పీ) పిలవాలని అధికారులు నిర్ణయించారు. ఆర్ఎఫ్‌పీ పిలవడంతోపాటు అర్హత కలిగిన ఏజెన్సీని ఎంపికచేయడం, ఆ ఏజెన్సీకి ఐదేళ్లపాటు ఆర్థిక వనరులను సమకూర్చే బాధ్యతను కూడా జీవీఎంసీకే అప్పగించారు. దీనికి జీవీఎంసీ కమిషనర్ కూడా సుముఖత వ్యక్తంచేయడంతో ఆర్ఎఫ్‌పీని ఎలా పిలవాలనే దానిపై అధికారులు కసరత్తు ప్రారంభించారు.

# భయమొంథా! దూసుకొస్తున్న తుఫాన్ మంగళవారం అర్ధరాత్రి నుంచి తీవ్రత

**కాకినాడ పోర్టు-తుని మధ్య తీరం దాటే అవకాశం**

**ఆ సమయంలో గంటకు 100కి.మీ వేగంతో గాలులు**

**మూడు రోజులు రెడ్ అలర్ట్ - కంట్రోల్‌రూమ్‌ల ఏర్పాటు**

**పోర్టులో ఐదో నెంబర్ ప్రమాద హెచ్చరిక**

**తూర్పున స్కూళ్లకు సోమ, మంగళవారం సెలవులు**

**ఆది, సోమవారాలు కాకినాడ బీచ్ మూసివేత**



కాకినాడ,కోనసీమ,తూర్పుగోదావరి జిల్లాల్లో కలెక్టరేట్లు, ఆర్డీవో కార్యాలయాలు, జలవనరులశాఖ, ట్రాన్స్‌కో కం ట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేశాయి. మూడు జిల్లాల కలె క్టర్లు తుఫాన్ సన్నాహక చర్యలపై వివిధ శాఖల అధి కారులతో శనివారం సమీక్షించారు. తూర్పుగోదావరి జిల్లాలో సోమ, మంగళవారాలు స్కూళ్లకు సెలవులు ప్రక టించారు. కాకినాడ బీచ్‌ను ఆదివారం, సోమవారాలు మూసివేస్తామని ప్రకటించారు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లోని తీర ప్రాంత మండలాల్లో హైఅలర్ట్ జారీ చే శారు. ఈ రెండు జిల్లాల్లో స్కూళ్లకు సెలవులు ప్రక టిం చాల్సి ఉంది. పెనుగాలుల ధాటికి విద్యుత్‌కు అంతరా యం కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏలేరు రిజర్వాయరులో ముందుగానే నీటిని విడుదల చేయడంతో పరీవాహక ప్రాంతాలను అప్రమత్తం చేశా రు. తుఫాన్ తీరం దాటే సమయంలో కాకినాడ జిల్లాపై తీవ్ర ప్రభావం పడనుంది. భారీ వర్షాలు కురిసే ప్రమా దం ఉందన్న హెచ్చరికలతో గ్రామ స్థాయిలో సిబ్బంది అంతా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి కార్యాచరణ రూపొందించారు. తుఫాన్ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. నిత్యావసరాలను తగిన ప్రదేశాల్లో ఉంచేలా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. టెలికం ఆపరేటర్లు సమన్వయంతో మొబైల్ టవర్ల వద్ద జనరేటర్లు ఏర్పాటు చేసి కమ్యూనికేషన్ సేవల్లో ఇబ్బందులు కలగకుండా చర్యలకు ఆదేశించారు.

థాయ్‌లాండ్ పేరు పెడితే ఇంతే..

1992 నుంచి ఇప్పటివరకు కాకినాడలో నాలుగు తుఫాన్లు తీరం దాటాయి. 1992లో నవంబరు 6న కాకినాడ వద్ద తుఫాన్ తీరం దాటిన సమయంలో ఉ మ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నష్టం సంభ వించింది. 1996 నవంబరు 6న కాకినాడలో తుఫాన్ తీరం దాటిన సమ యంలో భారీ గాలులు తీవ్ర నష్టం తెచ్చిపెట్టాయి. 2000లో తుఫాన్లకు పేర్లు పెట్టడం అమల్లోకి వచ్చింది. 2018 డిసెంబర్ 13 నుంచి 18 మధ్య పెథాయ్ తుఫాన్ కాకినాడ-యానాం మధ్యలో తీరం దాటింది. ఈ తుఫాన్‌కు అప్పట్లో థాయ్‌లాండ్ పేరు సూచించింది. ఆ తర్వాత 2020 అక్టోబరు 13న కాకి నాడలో ఓ మోస్తరు తుఫాన్ తీరం దాటింది. మళ్లీ ఇప్పుడు తీవ్ర తుఫాను ఏడేళ్ల తర్వాత కాకినాడలో తీరం దాటే అవకాశం ఉంది. ఈ తుఫాన్‌కు మొంథాగా థాయ్‌లాండ్ దేశం నామకరణం చేసింది. థాయ్‌భాషలో మొంథా అంటే సువాసన వెదజల్లే పుష్పం. ఒకరకంగా చెప్పాలంటే థాయ్‌లాండ్ తుఫాన్లకు పేర్లు పెడితే కాకినాడకు మూడినట్టేనన్న చర్చ జరుగుతోంది. గతంలో పెథాయ్ తుఫాన్ కాకినాడలో తీరం దాటిన సమయంలో గంటకు 80 నుంచి 90 కిలోమీటర్ల మధ్య వేగంతో గాలులు వీచాయి. అత్యధికంగా తాళ్లరేవు మండలంలో 16 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

నౌకలన్నీ సముద్రంలోకే...

తుఫాన్ కాకినాడ పోర్టు- తుని సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అంచనా వేస్తుండడంతో కాకి నాడ యాంకరేజ్, డీప్ వాటర్ పోర్టులు అప్రమత్త మయ్యాయి. సోమవారం నుంచి మూడు రోజులు అన్ని కార్గో ఎగుమతి, దిగుమతులు నిలిపివేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం డీప్‌వాటర్ పోర్టులో 19, యాంకరేజ్‌పోర్టులో ఆరు నౌకలు కార్గో కోసం లంగరు వేశాయి. వీటిని సోమవారం మధ్యాహ్నం తీరం నుం చి 150 నాటికల్ మైళ్ల దూరానికి తరలించనున్నారు. పోర్టులో సోమవారం నుంచి ఐదో నెంబరు ప్రమాద హెచ్చరిక ఎగురవేయనున్నారు. గడచిన ఏడేళ్లలో ఇదే తొలిసారి అని అధికారులు వివరించారు.

అప్రమత్తంగా ఉండండి : పవన్

పిఠాపురం,అక్టోబరు 25 (ఆంధ్రజ్యోతి): అధికారయంత్రాంగం అప్రమత్తంగా ఉ ండా లని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ సగలి షాన్‌మోహన్, ఇతర అధి కారులతో శనివారం సాయంత్రం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ జిల్లాలో సముద్ర తీరప్రాంతం ఉన్న పిఠాపురం, తుని, కాకినాడ రూరల్, సిటీ నియోజకవర్గాలతోపాటు తాళ్లరేవు మండలంపై తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉండబోతోందని వాతావరణశాఖ వేసిన అంచనాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. తీరం వెంబడి ఉన్న గ్రామాల్లోని ప్రజలు సురక్షితం గా ఉ ండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఏలేరు రిజర్వాయర్ పరిస్థితిపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు తదితర నియోజకవర్గాల ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని సూచించారు.

వస్తానన్న పవన్.. వద్దన్న కలెక్టర్

తుఫాన్ ప్రభావం సమాచారంతో కాకినాడ జిల్లాకు వస్తానని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కలెక్టర్ షాన్‌మోహన్‌కు తెలియజేశారు. అధికారయంత్రాంగం అంతా తుఫాన్ ఎదుర్కొనే సన్నద్ధతలో ఉందని.. ఇటువంటి సమయంలో జిల్లా పర్యటన వద్దని కలెక్టర్ సూచించారు. దీంతో పవన్ తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నారు.

కాకినాడకు 900 కి.మీ

ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం సాయంత్రం నాటికి గంటకు ఏడు కిలో మీటర్ల వేగంతో వాయు గుండంగా కదులుతోంది. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ ఆదివారం నాటికి తీవ్ర వాయు గుండంగా, సోమవారం నాటికి తుఫాన్‌గా, మంగళవారం నాటికి తీవ్ర తుఫాన్‌గా బలపడనుంది. ప్రస్తుతానికి పోర్టు బ్లెయిర్‌కు 440 కి.మీ, విశాఖకు 970 కి.మీ, కాకినాడకు 900 కిలోమీటర్ల దూరంలో కొనసాగుతోంది. మంగళ వారం అర్ధరాత్రికి తీవ్ర తుఫాన్ కాకినాడలో తీరం దాట నున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ సమ యంలో గంటకు 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయనున్నాయి. అటు తుఫా న్ తీరం దాటే సమయంలో గరిష్ఠంగా 20 సెంటీ మీట ర్ల మేర కుంభవృష్టిగా వానలు కురవనున్నాయి.

# రవాణా శాఖ కొరడా కొనసాగుతున్న ట్రావెల్స్ బస్సుల తనిఖీ


**పర్మిట్లు లేకుండా తిరుగుతున్న బస్సుల గుర్తింపు**

**కొన్ని బస్సుల్లో అత్యవసర ద్వారం మూసేసి అక్కడ సీట్ల ఏర్పాటు**

**10 బస్సులపై కేసుల నమోదు**

**ఆరు సీజ్**

**గత 11 రోజుల్లో 56 బస్సులపై కేసులు**



కర్నూలు జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ప్రమాదం నేపథ్యంలో రవాణా శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. నిబంధనలు పాటించని వాహనాలపై కొరడా ఝులిపిస్తున్నారు. శుక్రవారం ఆరు బస్సులపై కేసులు నమోదుచేసిన అధికారులు శనివారం ఏకంగా పదింటిపై కేసులు నమోదుచేశారు. మరో ఆరు బస్సులను సీజ్ చేశారు.

విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందినవారు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాల్లో ఉంటున్నారు. వారంతా తరచూ స్వస్థలాలకు వచ్చి వెళుతుంటారు. రైళ్ల కంటే ఎక్కువగా ప్రైవేటు బస్సులనే ఆశ్రయిస్తుంటారు. దీంతో ట్రావెల్స్ బస్సులకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. నగరం నుంచి వివిధ ప్రాంతాలకు ప్రతిరోజూ సగటున 50 వరకు ప్రైవేటు బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. పండుగ రోజుల్లో అయితే వందకుపైగా తిరుగుతాయి. అయితే ట్రావెల్స్ నిర్వాహకులు లాభాలను ఆర్జించాలనే ధ్యాసలో రవాణాశాఖ నిర్దేశించిన ప్రమాణాలు, నిబంధనలను పాటించడం లేదు. బస్సులకు సకాలంలో పర్మిట్‌లు కట్టడం లేదు. ఫిట్‌నెస్ పరీక్షలు చేయించడం లేదు. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. బస్సుల రిజిస్ట్రేషన్ సమయంలో అధికారులకు సీట్లు ఒకలా చూపించి, ఆ తరువాత ఎక్కువమంది ప్రయాణికులు పట్టేలా మార్చేస్తున్నారు. బస్సుకు పొరపాటున ఏదైనా ప్రమాదం జరిగితే ప్రయాణికులు సురక్షితంగా సకాలంలో బయటకు వచ్చేందుకు వీలుగా ఏర్పాటుచేసిన అత్యవసర ద్వారాన్ని కూడా మూసేసి అక్కడ సీట్లను ఏర్పాటుచేస్తున్నారు. దీనివల్ల ప్రమాదం జరిగితే ప్రయాణికులు బయటపడేమార్గం ఉండడం లేదు. టూరిస్ట్ బస్సులుగా తిప్పేందుకు అనుమతులు తీసుకుని కొందరు స్టేజ్ క్యారియర్లుగా తిప్పుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇక స్లీపర్ బస్సుల్లో ప్రయాణికులు నడిచేందుకు కేవలం ఒకటి, రెండు అడుగులు మాత్రమే ఖాళీ ఉంటుంది. విశాలమైన మార్గం లేకపోవడంతో ప్రమాదం జరిగినప్పుడు ప్రయాణికులు సకాలంలో బయటపడేందుకు వీలుండడం లేదు. పైగా రాష్ట్రంలో తిరుగుతున్న ట్రావెల్స్ బస్సులన్నీ ఇతర రాష్ట్రాలు, ఇతర జిల్లాల్లో రిజిస్ట్రేషన్ జరిగినవే కావడంతో ఇక్కడి అధికారులకు బస్సుల్లో మార్పులు చేస్తే రిజిస్ట్రేషన్ జరగకుండా నిలుపుదల చేసేందుకు అవకాశం ఉండడం లేదు.

వరుస ప్రమాదాల నేపథ్యంలో తనిఖీలు

గత నెల 15న రాజస్థాన్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఒకటి దగ్ధమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రైవేటు ట్రావెల్స్‌లో భద్రత, ట్రావెల్స్ నిర్వాహకులు నిబంధనలు మేరకు బస్సులను తిప్పుతున్నారా?, లేదా?...అనేది తనిఖీ చేయాలని రవాణా శాఖ అధికారులను ఆశాఖ కమిషనర్ మనీష్‌కుమార్‌సిన్హా ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్ ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ తనిఖీ ప్రారంభించారు. తాజాగా కర్నూలు జిల్లాలో కావేరీ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురవ్వడంతో మరింత ముమ్మరం చేశారు. గత 11 రోజుల్లో జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 56 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదుచేసి రూ.పది లక్షలు జరిమానా విధించారు. ఇవికాకుండా శుక్రవారం ఆరు, శనివారం 16 బస్సులపై కేసులు నమోదుచేశారు. శుక్రవారం కేసులు నమోదుచేసిన ఆరు బస్సుల్లో రెండింటికి పర్మిట్‌లు లేకపోవడంతో సీజ్ చేశారు. శనివారం మరో ఆరు బస్సులను సీజ్ చేశారు. శనివారం సీజ్‌చేసిన వాటిలో వర్షిణి, కావేరి, ఏఆర్ ట్రావెల్స్, శ్రీకృష్ణ ట్రావెల్స్, కేఆర్‌టీ ట్రావెల్స్‌కు చెందిన బస్సులు ఉన్నాయి. వీటిల్లో సీట్లను మార్చడం, అత్యవసర ద్వారం మూసేసి అక్కడ అదనంగా సీట్లను ఏర్పాటుచేయడం, పర్మిట్లు లేకపోవడం వంటి ఉల్లంఘనలు గుర్తించినట్టు డీటీసీ ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు వివరించారు.

# సినిమా




## జాన్వీ కపూర్‌ను తొక్కేస్తున్నారా..!

బాలీవుడ్ అందాల భామ జాన్వీ కపూర్ ప్రస్తుతం తెలుగులోనూ సినిమాలు చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. మొన్నటివరకు బాలీవుడ్ లో సత్తా చాటిన ఈ అమ్మడు.. తెలుగులో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ తో కలిసి దేవర సినిమా చేసింది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన దేవర సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా తర్వాత ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తో కలిసి పెద్ది సినిమాలో నటిస్తుంది. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఈ మూవీలో జాన్వీ పల్లెటూరి అమ్మాయిగా కనిపించనుంది. వీటితో పాటే బాలీవుడ్ లోనూ కొన్ని సినిమాలు చేస్తుంది. ఇదిలా ఉంటే తాజాగా జాన్వీ కపూర్ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి.

తాజాగా ఓ ఇంటర్వ్యూలో జాన్వీ కపూర్ పురుష అహంకారం గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. జాన్వీ రీసెంట్ గా టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో పాల్గొంది. జాన్వీతో పాటు బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ కూడా ఈ షోలో పాల్గొన్నారు ఈ షోలో జాన్వీ మాట్లాడుతూ.. " నేను సినిమా బ్యాగ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ నుంచి వచ్చాను.. అయినా కూడా కొన్ని విషయాలు నేను ఇండస్ట్రీకి వచ్చిన తర్వాతే నేర్చుకున్నాను. ఇక్కడ రాణించాలంటే అహంకారాన్ని ముఖ్యంగా పురుష అహంకారాన్ని ఎదుర్కోవాల్సిందే.. నలుగురు ఆడవాళ్లు ఉన్న ప్లేస్‌లో నేను ధైర్యంగా మాట్లాడగలను. నా అభిప్రాయాన్ని బయట పెట్టగలను. అదే నలుగురు మగవాళ్లు ఉన్న దగ్గర నేను ధైర్యంగా మాట్లాడలేను.. ఎందుకంటే ఆ మగాళ్లు ఫీల్ అవ్వకుండా వాళ్ల ఈగో హర్ట్ అవ్వకుండా నేను నా అభిప్రాయాన్ని చెప్పాల్సి ఉంటుంది. అలా మాట్లాడాలంటే చాలా నేర్పు ఉండాలి అని తెలిపింది.

అలాగే మనలో ఎంత టాలెంట్ ఉన్నా.. మనం ఎంత గొప్పగా నటించగలిగినా.. అవతలి వారికోసం కొంచం తగ్గి నటించాల్సి ఉంటుంది. అంతే కాదు కొన్నిసార్లు మనకు ఏదైనా నచ్చకపోతే.. నాకు నచ్చలేదు.. నేను చేయను అని చెప్పం దానికి బదులు నాకు అర్థం కాలేదు అని చెప్పాల్సి వస్తుంది. ఇక్కడ రాణించాలి అంటే కొన్ని రాజకీయాలను ఎదుర్కోవాల్సిందే అని జాన్వీ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.





## ఈ పర్వత పండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు.. ఇదో అమృతఫలం!

ఉత్తరాఖండ్‌లోని బాగేశ్వర్ వంటి కొండ ప్రాంతాలలో లభించే ఈ పండు అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలు అందిస్తుంది. మనలో రోగనిరోధక శక్తిని పెంచి శరీరం బలంగా, ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఇందులో విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ పండ్లు ఎక్కువగా పర్వత ప్రాంతాల్లో పండుతాయి కాబట్టి ప్రత్యేకమైన రుచిని కలిగి ఉంటాయి. పర్వత వాతావరణం, నేల వాటికి ఒక ప్రత్యేకమైన రుచిని ఇస్తాయి. వర్షాకాలంలో చెట్లపై పూర్తిగా పండినప్పుడు, అవి అత్యంత తాజాగా, కమ్మటి రుచిని కలిగి ఉంటుంది ఈ పీయర్ ఫ్రూట్. దీనిని పర్వత బేరీ అని కూడా అంటారు. ఈ పండు పూర్తి ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం%ి%పర్వత బేరి పండ్లను ఎటువంటి రసాయన ఎరువులు లేదా పురుగుమందులు లేకుండా పండిస్తారు. అవి పూర్తిగా సేంద్రీయ పండ్లు. పర్యావరణ అనుకూలమైనవి. గ్రామీణ ప్రాంతాల్లో సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి వీటిని పండిస్తారు. అందువల్ల వాటి రుచి, పోషక విలువలు సమృద్ధిగా ఉంటాయి. పియర్స్ లో పొటాషియం, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. యాంటీఆక్సిడెంట్లు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఇది ధమనులను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోజూ పియర్ తినడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

బేరి పండ్లు తీపి, రిఫ్రెషింగ్ రుచిని కలిగి ఉంటాయి. ఈ పండు మార్కెట్‌లోకి రాగానే దాని డిమాండ్ పెరుగుతుంది. చాలా మంది ప్రజలు దీనిని పచ్చిగా తింటారు. కొందరు చట్నీలు, ఊరగాయలు కూడా తయారు చేస్తారు. బేరి పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరగడమే కాకుండా కాలానుగుణ వ్యాధుల నుండి కూడా రక్షణ లభిస్తుంది.బేరి పండ్లు తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కలిగిన పండు, ఇది బరువు నిర్వహణకు సహాయపడుతుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది. ఆకలి, జంక్ ఫుడ్ కోరికలను తగ్గిస్తుంది. ఇది జీవక్రియను పెంచుతుంది. ఊబకాయాన్ని నియంత్రిస్తుంది. బేరి పండ్లలో విటమిన్ సి, కె పుష్కలంగా ఉండి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. వర్షాకాలంలో సాధారణంగా వచ్చే జలుబు, ఫ్లూ, వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి రక్షించడంలో ఇవి సహాయపడతాయి. రోజూ ఒక బేరి పండు తినడం వల్ల మీ శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది.



## బాబోయ్.. వీళ్లు నిమ్మకాయ వాసన చూసినా నష్టపోతారు..

నిమ్మకాయ చేసే మేలు దాదాపు అందరికీ తెలుసు..నిమ్మకాయలో సి-విటమిన్ అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధకశక్తిని పెంచుతుంది. ఇందులోని సిట్రిక్ యాసిడ్ చర్మం ముడతలు పడకుండా, కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా చేస్తుంది. ఇలా ఒకటేమిటి ఎన్నో పోషకాలు కలిగిన అద్భుత ఫలం నిమ్మకాయ. ముఖ్యంగా వేసవిలో అధిక వేడి, ఉక్కపోత వల్ల చెమటలు పట్టడం, శరీరం డీహైడ్రేషన్‌కు గురికావడం ప్రారంభవుతుంది. అయితే నిమ్మ రసం గ్లాసుడు తాగితే ఈ మొత్తం బాధలన్నీ చిటికెలో ఎగిరిపోతాయి. ఇందులోని విటమిన్ సి శరీరాన్ని చల్లబరచడమే కాకుండా రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. అందుకే వేసవిలో చాలా మంది నిమ్మ రసం తాగుతుంటారు.

అయితే, కొన్ని ఆరోగ్య సమస్యలున్న వారు ఎట్టిపరిస్థితుల్లోనూ నిమ్మ రసం తాగకూడదని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా అధిక ఆమ్లత్వం ఉన్నవారు నిమ్మరసం అస్సలు తాగకూడదు. అలాగే, తరచుగా గుండెల్లో మంట, పుల్లని త్రేన్పులు, కడుపులో గ్యాస్ వంటి సమస్యలు ఉన్నవారు నిమ్మ రసానికి దూరంగా ఉండాలి. నిమ్మకాయలో ఉండే సిట్రిక్ ఆమ్లం.. కడుపులో ఆమ్లతను మరింత పెంచి సమస్యను తీవ్రతరం చేస్తుంది.

కడుపులో అల్సర్ ఉంటే నిమ్మకాయ నీళ్లు తాగడం అంత మంచిది కాదు. నిమ్మకాయలోని ఆమ్లం వ్రణోత్పత్తి ప్రాంతానికి మరింత నష్టం కలిగిస్తుంది. ఇది నొప్పి, చికాకును కూడా పెంచుతుంది. నిరంతర కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారు కూడా నిమ్మ రసం నివారించాలి. నిమ్మ రసం ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరంలో యూరిక్ యాసిడ్ పెరుగుతుంది. ఇది కీళ్లలో వాపు, నొప్పిని మరింత పెంచుతుంది. ఒకవేళ తాగవల్సి వస్తే తక్కువ పరిమాణంలో వేడి లేదా గోరువెచ్చని నీటిలో కలిపి తాగవచ్చునని సూచిస్తున్నారు.

## వన్డే క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ..

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్ చరిత్రలో మరో అరుదైన మైలురాయిని అధిగమించాడు. ఆస్ట్రేలియాతో సిడ్నీలో జరిగిన మూడో వన్డేలో అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు చేసిన కోహ్లీ, శ్రీలంక మాజీ కెప్టెన్ కుమార సంగక్కర రికార్డును బద్దలు కొట్టి వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఈ ఘనత సాధించడం ద్వారా కోహ్లీ తన ఆరాధ్యదైవం సచిన్ టెండూల్కర్ తర్వాత నిలిచిన ఏకైక ఆటగాడిగా రికార్డు సృష్టించాడు.ఆస్ట్రేలియాతో జరిగిన ఆఖరి వన్డేలో మెరుపు హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా విరాట్ కోహ్లీ.. శ్రీలంక దిగ్గజం కుమార సంగక్కర పేరిట ఉన్న అత్యధిక పరుగుల రికార్డును అధిగమించాడు. ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ సంగక్కర రికార్డును బ్రేక్ చేయడానికి 54 పరుగులు చేయాల్సి వచ్చింది. కుమార సంగక్కర 404 వన్డేల్లో 14,234 పరుగులు చేశాడు. కోహ్లీ తన 293వ వన్డే ఇన్నింగ్స్‌లోనే 14,255లి పరుగులు చేసి రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతను అజేయంగా 74 పరుగులు చేసి, భారత్‌కు 9 వికెట్ల విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించాడు.

వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ ఇప్పుడు తన ఆరాధ్యదైవం సచిన్ టెండూల్కర్ వెనకే నిలిచాడు. సచిన్ టెండూల్కర్ 452 ఇన్నింగ్స్‌లలో 18,426 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ సాధించిన ఈ రికార్డుకు అతని అద్భుతమైన యావరేజ్ బలం. వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన టాప్ 10 బ్యాటర్లలో 50 కంటే ఎక్కువ సగటు (దాదాపు 57.69) ఉన్న ఏకైక ఆటగాడు కోహ్లీ కావడం విశేషం. సచిన్ సగటు 44.83గా ఉంది.




## రోహిత్-కోహ్లీ రిటైర్మెంట్ సంకేతాలు?

ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల అద్భుతమైన భాగస్వామ్యంతో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ మ్యాచ్ ముగిసిన తర్వాత ఈ ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అభిమానులను తీవ్ర భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. సిడ్నీ వన్డే అనంతరం రోహిత్, కోహ్లీ ఇద్దరూ ఆస్ట్రేలియా దేశానికి గుడ్ బై చెప్పడం, వారి వ్యాఖ్యల తీరు చూస్తుంటే, వారు అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇస్తున్నారేమోననే ఊహాగానాలు సోషల్ మీడియాలో చెలరేగుతున్నాయి. దీంతో అభిమానులు ఎమోషనల్‌గా రియాక్ట్ అవుతున్నారు.సిడ్నీలో జరిగిన మూడో వన్డేలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ అద్భుతంగా ఆడి, 168 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌కు విజయాన్ని అందించారు. అయితే, ఈ మ్యాచ్ తర్వాత వారిద్దరూ చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆందోళనకు గురిచేశాయి.

రోహిత్ శర్మ మాట్లాడుతూ.. ఆస్ట్రేలియాకు వచ్చి ఆడటం తనకు చాలా ఇష్టమని, 2008 నాటి జ్ఞాపకాలు ఇంకా తాజాగా ఉన్నాయని చెప్పారు. అయితే, "మళ్లీ ఆస్ట్రేలియాలో ఆడటానికి వస్తానో లేదో తనకు తెలియదు" అని వ్యాఖ్యానించారు. భారత మాజీ కెప్టెన్ చేసిన ఈ ప్రకటనను అభిమానులు రిటైర్మెంట్ సంకేతంగా పరిగణిస్తున్నారు.

మరోవైపు, విరాట్ కోహ్లీ కూడా ఆస్ట్రేలియాకు రావడం, అక్కడ ఆడటం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా అభిమానులు అందించిన మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ చేతులెత్తి వారి అభివాదాన్ని స్వీకరించారు.

విరాట్ కోహ్లీ అభినందనలు స్వీకరించిన తీరుపై గతంలో కూడా చర్చ జరిగింది. అడిలైడ్ వన్డే తర్వాత కూడా విరాట్ అలాగే అభిమానులకు అభివాదం చేయడంతో, అతను మళ్లీ మైదానంలోకి రాడనే ఊహాగానాలు వచ్చాయి. అయినప్పటికీ, అతను సిడ్నీ మ్యాచ్‌లో 74 పరుగుల బలమైన ఇన్నింగ్స్ ఆడాడు.

అయితే రోహిత్ శర్మ "మళ్లీ ఆస్ట్రేలియాకు వస్తానో లేదో తెలియదు" అని చెప్పడం, కోహ్లీ అంతకుముందు చేసిన అభివాదం, ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు కలిసి ఆస్ట్రేలియాకు వీడ్కోలు పలికేలా మాట్లాడటం%ి% ఈ అంశాలన్నీ కలిసి సోషల్ మీడియాలో వారి రిటైర్మెంట్ గురించి చర్చను పెంచాయి.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల వ్యాఖ్యల కారణంగా సోషల్ మీడియాలో అభిమానులు తీవ్ర భావోద్వేగాలకు లోనవుతున్నారు. చాలా మంది అభిమానులు హార్ట్ ఇమోజీలతో, ఏడుస్తున్న ఎమోజీలను షేర్ చేస్తూ, తమ అభిమాన ఆటగాళ్లు రిటైర్ అవ్వకుండా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H.NO. 1-94, NEKUNAMPURAM, POKUR, PRAKASAM, ANDHRA PRADESH - 523113.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2843. Ph:9849707349 . email:kvp6858@gmail.com.